వికీపీడియా
స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము

బుర్రా వెంకటేశం

బుర్రా వెంకటేశం గౌడ్ 1995 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన 2024 నవంబర్ 30న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్‌గా నియమితుడై[2][3][4] డిసెంబర్ 5న బాధ్యతలు చేపట్టాడు.[5]

బుర్రా వెంకటేశం



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సి) చైర్మన్

అధికారంలో ఉన్న వ్యక్తి

అధికార ప్రారంభం
2024 డిసెంబర్ 5 - 2030 ఏప్రిల్ 4

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి

ప్రస్తుత పదవిలో

అధికార కాలం
18 డిసెంబర్ 2023 - 4 డిసెంబర్ 2024

వ్యక్తిగత వివరాలు

జననం	1968 ఏప్రిల్ 10 ఓబుల్ కేశవపురం గ్రామం, జనగాం మండలం, జనగామ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
తల్లిదండ్రులు	బుర్రా నారాయణగౌడ్, గౌరమ్మ
జీవిత భాగస్వామి	గీతాలక్ష్మి
సంతానం	యోగ్య హరిప్రకాశ్, భవ్యశ్రీ
నివాసం	హైదరాబాద్

జననం

బుర్రా వెంకటేశం 1968 ఏప్రిల్ 10న తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, ఓబుల కేశవపురం గ్రామంలో బుర్రా నారాయణ గౌడ్, గౌరమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన రెండో తరగతిలో ఉండగానే తన ఏడేళ్ల వయస్సులోనే తండ్రి నారాయణను కోల్పోయాడు. ఏడవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఏడవ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి ర్యాంకు సాధించాడు. ఆయన తరువాత నల్గొండ జిల్లా సర్వేలు గురుకుల పాఠశాలలో 8 వ తరగతి నుండి పదో తరగతి వరకు చదివి పదో తరగతిలో టాపర్‌గా నిలిచారు. బి. వెంకటేశం తరువాత హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ ప్రైవేటుగా చదివి టాపర్‌గా నిలిచి చదువుకుంటూనే మరోపక్క ట్యూషన్స్ చెబుతూ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ చేశాడు.[6]

వృత్తి జీవితం

బుర్రా వెంకటేశం ఐఏఎస్ కావాలనే సంకల్పంతో హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆప్షనల్ సబ్జెక్టులుగా తీసుకుని 1990లో తొలిసారి సివిల్స్ రాశాడు, మొదటి ప్రయత్నంలో ఆయన సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించి శిక్షణ అనంతరం 1993 జనవరిలో బెంగుళూరులో కస్టమ్స్ అధికారిగా చేరాడు. ఆయన రెండో ప్రయత్నంగా ఆంత్రోపాలజీ, తెలుగు లిటరేచర్ ఆప్షనల్ సబ్జెక్టులుగా తీసుకుని కోచింగ్ లేకుండానే 1994లో సివిల్స్ కు ప్రిపేర్ అయి 1995లో మెయిన్స్ రాసి తరువాత వెలువడిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు & ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1వ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచాడు.

పూర్వ విద్యార్థి	ఉస్మానియా యూనివర్సిటీ
వృత్తి	ఐ.ఎ.ఎస్ ఆఫీసర్, సాహితీకారుడు, పాటల రచయిత

బుర్రా వెంకటేశం ఐఏఎస్ శిక్షణ అనంతరం 1996లో ఆదిలాబాద్ ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. ఆయన 1996లో చివర్లో తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా, 1998లో రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, 1999లో వరంగల్ మునిసిపల్ కమిషనర్‌గా,[7] 2001లో చిత్తూరు జాయింట్ కలెక్టర్‌గా, 2003లో గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2005 నుంచి 2008 వరకు మెదక్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేశాడు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా, స్టేట్ టూరిజం డిపార్ట్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వివిధ హోదాల్లో పనిచేశాడు.


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని మన్మోహన్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో బుర్రా వెంకటేశం

బుర్రా వెంకటేశంను 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత అఖిల భారత సర్వీస్ అధికారుల విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు.[8] ఆయన తరువాత తెలంగాణ రాష్ట్ర హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా, సమాచార పౌరసంబంధాల కమిషనర్‌గా నియమితుడయ్యాడు.[9] బుర్రా వెంకటేశం 2015లో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక & పర్యాటక శాఖ కార్యదర్శిగా నియమితుడై 2017లో డిసెంబర్ 15 నుంచి 19 వరకు ఐదురోజులపాటు నిర్వహించిన తెలుగు మహాసభల కోర్ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు.[10] బుర్రా వెంకటేశంకు బీసి సంక్షేమ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జనవరి 2018లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.[11] ఆయనను 2020 ఫిబ్రవరి 2న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది.[12][13][14] ఆయనను 2023 డిసెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలతో ప్రభుత్వం నియమించింది.[15][16][17][18]

బుర్రా వెంకటేశంను 2024 మార్చి 16న రాష్ట్ర గవర్నర్ కార్యదర్శిగా అదనపు భాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేయగా,[19] 2024 డిసెంబర్ 4 వరకు పని చేశాడు.[20] ఆయన 2024 నవంబర్ 10 వరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా తన భాధ్యతలు నిర్వహించాడు.[21]

ఆయన 2023 డిసెంబర్ 18 నుండి 2024 డిసెంబర్ 4 వరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు.[22] బుర్రా వెంకటేశం ఐఏఎస్ అధికారిగా మూడున్నరేళ్ల పదవీకాలం ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్)కు దరఖాస్తు చేసుకోగా దానిని 2024 డిసెంబర్ 4న ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.[23]

బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి

బుర్రా వెంకటేశం 2022లో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అభ్యర్థులకు సలహాలు-సూచనలు అందించేందుకు వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసి తన ప్రసంగాల ద్వారా అనేక సలహాలు, సూచనలు అందజేశాడు.[24][25]

ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్

తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల (వీసీ) పదవీకాలం 2024 ఏప్రిల్ 21న ముగియడంతో 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీలను ప్రభుత్వం నియమించింది. బుర్రా వెంకటేశం జేఎన్‌టీయూ-హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ వీసీగా నియమితుడయ్యాడు.[26][27][28]

రచనలు

- బుర్రా వెంకటేశం 2019లో **సెల్ఫీ ఆఫ్ సక్సెస్** పేరుతో ఆంగ్లంలో పుస్తకాన్ని రచించాడు. ఆయన రాసిన ఈ పుస్తకం విడుదలైన ఐదు నెలల కాలంలో ప్రపంచవ్యాప్తంగా 42 వేల కాపీలు అమ్ముడై 'అమెజాన్'లో టాప్ పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది.[29][30][31][32][33] ఈ పుస్తకంపై సినీ నటులు మహేష్ బాబు, ప్రభాస్, వెంకటేష్‌తో పాటు సామాన్య ప్రజలు నుండి ప్రశంసలు అందుకున్నాడు.[34]
- రెండో రచన 'గెలుపు పిలుపు' 2020 జనవరిలో విడుదలైంది.[35]
- జీవన ధన్య శతకం[36][37]
- బుద్ధం శరణం గచ్ఛామి
- రామాయణ పరివారము[38][39]
- అనుబంధాల పూదోట (ప్రధాన సంపాదకుడు)[40]
- శతక షోడశి (ప్రధాన సంపాదకుడు)
- బతుకమ్మ బతుకమ్మ.. పాట[41]


తెలంగాణ ప్రభుత్వం అందించే కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారంలో 2018, సెప్టెంబరు 09న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న బుర్రా వెంకటేశం

ఆశ్రయ కేంద్రం

బి.వెంకటేశం ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టరుగా చేసినప్పుడు మానసికంగా దెబ్బతిని ఇల్లొదిలి రోడ్లపై కాలం గడిపే వారికి ఆశ్రయం కల్పించి, సంస్కరించాలని అనుకున్నదే తడవుగా తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో *ఆశ్రయ కేంద్రం*గా నామకరణం చేసి ప్రారంభించాడు. నండూరి జైరాజ్ అనే స్వచ్ఛంద సేవకుడు నిర్వహణలో అది కొనసాగింది. నిర్వహణ వ్యయాన్ని కలెక్టర్ వెంకటేశం భరించారు. భోజనం మాత్రం ఆసుపత్రి సమకూర్చేది. ఆయన బదిలీపై తెలంగాణ వెళ్లినప్పటికీ డబ్బులు పంపిస్తూ వచ్చారు.[42]

మూలాలు

1. Sakshi (28 July 2021). "ఐఏఎస్ అధికారికి మాతృవియోగం" (https://www.sakshi.com/telugu-news/telangana/ias-officer-mother-passaway-tragedy-warangal-1382736). Archived (https://web.archive.org/web/20210728073400/https://www.sakshi.com/telugu-news/telangana/ias-officer-mother-passaway-tragedy-warangal-1382736) from the original on 28 July 2021. Retrieved 28 July 2021.

2. Eenadu (30 November 2024). "టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం" (https://web.archive.org/web/20241130065245/https://www.eenadu.net/telugu-news/telangana/new-chairman-appointed-fpr-tgpsc/1801/124215311). Archived from the original (https://www.eenadu.net/telugu-news/telangana/new-chairman-appointed-fpr-tgpsc/1801/124215311) on 30 November 2024. Retrieved 30 November 2024.
3. NT News (1 December 2024). "బుర్రా వెంకటేశం.. ట్యూషన్ టీచర్ నుంచి టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా." (https://web.archive.org/web/20241201160849/https://www.ntnews.com/telangana/burra-venkatesham-appointed-as-tgpsc-chairman-1809770) Archived from the original (https://www.ntnews.com/telangana/burra-venkatesham-appointed-as-tgpsc-chairman-1809770) on 1 December 2024. Retrieved 1 December 2024.
4. Zee News Telugu (30 November 2024). "టీజీపీఎస్సీకి కొత్త బాస్ గా సీనియర్ ఐఏఎస్" (https://web.archive.org/web/20241130152649/https://zeenews.india.com/telugu/telangana/burra-venkatesham-ias-appointed-as-tgpsc-new-chairman-details-pa-184945). Archived from the original (https://zeenews.india.com/telugu/telangana/burra-venkatesham-ias-appointed-as-tgpsc-new-chairman-details-pa-184945) on 30 November 2024. Retrieved 30 November 2024.
5. ETV Bharat News (5 December 2024). "యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది : బుర్రా వెంకటేశం" (https://web.archive.org/web/20241205175544/https://www.etvbharat.com/te/!state/burra-venkatesham-takes-charged-as-tgpsc-chairman-today-telangana-news-tgs24120504026). Archived from the original (https://www.etvbharat.com/te/!state/burra-venkatesham-takes-charged-as-tgpsc-chairman-today-telangana-news-tgs24120504026) on 5 December 2024. Retrieved 5 December 2024.
6. Andhra Jyothy (2018). "పుస్తకం మలిచిన మనిషిని..!" (https://web.archive.org/web/20220410070338/https://lit.andhrajyothy.com/sahityanews/burra-venkatesam-special-interview-10970). Archived from the original (https://lit.andhrajyothy.com/sahityanews/burra-venkatesam-special-interview-10970) on 10 April 2022. Retrieved 10 April 2022.
7. Eenadu (19 April 2021). "మహా ప్రగతి." (https://web.archive.org/web/20220410070850/https://www.eenadu.net/telugu-news/districts/1900/697/121080117) Archived from the original (https://www.eenadu.net/telugu-news/districts/1900/697/121080117) on 10 April 2022. Retrieved 10 April 2022.
8. Sakshi (23 August 2014). "ఎక్కడివారక్కడే." (https://web.archive.org/web/20220321184547/https://www.sakshi.com/news/national/ias-ips-officers-allotted-for-telangana-andhra-pradesh-160284) Archived from the original (https://www.sakshi.com/news/national/ias-ips-officers-allotted-for-telangana-andhra-pradesh-160284) on 21 March 2022. Retrieved 21 March 2022.
9. జనంసాక్షి (11 June 2014). "ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా బుర్రా వెంకటేశం" (https://web.archive.org/web/20190924152236/http://janamsakshi.org/79098). *janamsakshi.org*. Archived from the original (http://janamsakshi.org/79098) on 24 September 2019. Retrieved 24 September 2019.
10. Zee News Telugu (4 January 2018). "2017లో తెలుగు సాహితీ పరిమళాలు..!" (https://web.archive.org/web/20220320214300/https://zeenews.india.com/telugu/ap/2017-in-the-field-of-telugu-literature-3358). Archived from the original (https://zeenews.india.com/telugu/ap/2017-in-the-field-of-telugu-literature-3358) on 20 March 2022. Retrieved 20 March 2022.
11. Mana Telangana (2 January 2018). "రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు" (https://web.archive.org/web/20220322082949/https://www.manatelangana.news/ias-transfers-heavily-in-the-state/). Archived from the original (https://www.manatelangana.news/ias-transfers-heavily-in-the-state/) on 22 March 2022. Retrieved 22 March 2022.
12. 10TV (3 February 2020). "ఇదే ఫస్ట్ టైమ్ : తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు" (https://web.archive.org/web/20220322082402/https://10tv.in/telangana/ias-transfers-telangana-25044-48263.html) (in telugu). Archived from the original (https://10tv.in/telangana/ias-transfers-telangana-25044-48263.html) on 22 March 2022. Retrieved 22 March 2022.

13. Eenadu (29 October 2021). "స్వశక్తిపై నమ్మకముంటేనే విజయం" (https://web.archive.org/web/20220401082659/https://www.eenadu.net/telugu-news/districts/hyderabad/529/121221532). Archived from the original (https://www.eenadu.net/telugu-news/districts/hyderabad/529/121221532) on 1 April 2022. Retrieved 1 April 2022.
14. Namasthe Telangana (26 March 2021). "వెనుకబడిన సంక్షేమ శాఖ కార్యాలయం ఆకస్మిక తనిఖీ" (https://www.ntnews.com/medchal/backward-welfare-department-office-23968/). *Namasthe Telangana*. Archived (https://web.archive.org/web/20210523132931/https://www.ntnews.com/medchal/backward-welfare-department-office-23968/) from the original on 23 May 2021. Retrieved 23 May 2021.
15. Namaste Telangana (17 December 2023). "తెలంగాణలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ" (https://web.archive.org/web/20231218170128/https://www.ntnews.com/telangana/telangana-government-transfers-11-ias-officers-1391307). Archived from the original (https://www.ntnews.com/telangana/telangana-government-transfers-11-ias-officers-1391307) on 18 December 2023. Retrieved 18 December 2023.
16. ETV Bharat News (18 December 2023). "రాష్ట్రంలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీ - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం" (https://web.archive.org/web/20231218170312/https://www.etvbharat.com/telugu/telangana/state/hyderabad/ias-officers-transfer-in-telangana-telangana-government-eleven-ias-officers-transfers/ts20231217163052383383261). Archived from the original (https://www.etvbharat.com/telugu/telangana/state/hyderabad/ias-officers-transfer-in-telangana-telangana-government-eleven-ias-officers-transfers/ts20231217163052383383261) on 18 December 2023. Retrieved 18 December 2023. {{cite news}}: zero width space character in |title= at position 25 (help)
17. V6 Velugu (18 December 2023). "పాతుకుపోయినోళ్లను మార్చేస్తున్నరు .. ఏండ్లకేండ్లుగా ఒకే డిపార్ట్ మెంట్‌లో ఉన్నోళ్లపై బదిలీ వేటు" (https://web.archive.org/web/20231218170523/https://www.v6velugu.com/11-ias-transferred-in-telangana-). Archived from the original (https://www.v6velugu.com/11-ias-transferred-in-telangana-) on 18 December 2023. Retrieved 18 December 2023. {{cite news}}: zero width space character in |title= at position 71 (help)
18. Sakshi (19 December 2023). "బుర్రా వెంకటేశం బాధ్యతల స్వీకరణ" (https://web.archive.org/web/20240103171237/https://www.sakshi.com/telugu-news/telangana/burra-venkatesham-took-charge-chief-secretary-education-department-1887564). Archived from the original (https://www.sakshi.com/telugu-news/telangana/burra-venkatesham-took-charge-chief-secretary-education-department-1887564) on 3 January 2024. Retrieved 3 January 2024.
19. Eenadu. "తెలంగాణ గవర్నర్‌ ముఖ్య కార్యదర్శి బదిలీ" (https://web.archive.org/web/20240316172155/https://www.eenadu.net/telugu-news/general/transfer-of-cs-to-telangana-governor/0600/124052310). Archived from the original (https://www.eenadu.net/telugu-news/general/transfer-of-cs-to-telangana-governor/0600/124052310) on 16 March 2024. Retrieved 16 March 2024.
20. Prabha News (4 December 2024). "TG - గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శిగా దాన కిశోర్ కు అదనపు బాధ్యతలు" (https://web.archive.org/web/20241204093523/https://www.prabhanews.com/tsnews/tg-addition-chages-of-dana-kishore-to-governor-principle-secretary/). Archived from the original (https://www.prabhanews.com/tsnews/tg-addition-chages-of-dana-kishore-to-governor-principle-secretary/) on 4 December 2024. Retrieved 4 December 2024.
21. Andhrajyothy (12 November 2024). "మళ్లీ ఐఏఎస్‌ల బదిలీలు." (https://web.archive.org/web/20241112034713/https://www.andhrajyothy.com/2024/telangana/telangana-government-transfers-ias-officer-smita-sabharwal-to-new-roles-1333745.html) Archived from the original (https://www.andhrajyothy.com/2024/telangana/telangana-government-transfers-ias-officer-smita-sabharwal-to-new-roles-1333745.html) on 12 November 2024. Retrieved 12 November 2024.

22. Eenadu (18 December 2023). "తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు.. జలమండలి ఎండీగా సుదర్శన్‌రెడ్డి" (https://web.archive.org/web/20231218170712/https://www.eenadu.net/telugu-news/general/transfer-of-11-ias-officers-in-telangana/0600/123233836). Archived from the original (https://www.eenadu.net/telugu-news/general/transfer-of-11-ias-officers-in-telangana/0600/123233836) on 18 December 2023. Retrieved 18 December 2023.
23. "బుర్రా వెంకటేశం వీఆర్ఎస్‌కు ఆమోదం" (https://web.archive.org/web/20241204174540/https://www.dishadaily.com/telangana/govt-approves-burra-venkatesham-vrs-390515). 4 December 2024. Archived from the original (https://www.dishadaily.com/telangana/govt-approves-burra-venkatesham-vrs-390515) on 4 December 2024. Retrieved 4 December 2024.
24. Namasthe Telangana (5 June 2022). "అధ్యయనం, అవగాహనతోనే పోటీపరీక్షల్లో విజయం" (https://web.archive.org/web/20220605074528/https://www.ntnews.com/hyderabad/hyderabad-district-news-1528-614081). Archived from the original (https://www.ntnews.com/hyderabad/hyderabad-district-news-1528-614081) on 5 June 2022. Retrieved 5 June 2022.
25. Andhra Jyothy (20 May 2022). "గ్రూప్-1 ప్రిపరేషన్ పై సరిగా దృష్టి పెట్టండి...సక్సెస్ సాధిస్తారు:బుర్రా వెంకటేశం" (https://web.archive.org/web/20220605074917/https://m.andhrajyothy.com/telugunews/burra-venkatesam-coment-mrgs-telangana-1822052004584717) (in ఇంగ్లీష్). Archived from the original (https://m.andhrajyothy.com/telugunews/burra-venkatesam-coment-mrgs-telangana-1822052004584717) on 5 June 2022. Retrieved 5 June 2022.
26. Andhrajyothy (21 May 2024). "ఇన్‌ఛార్జ్ వీసీలు వచ్చేశారు.. ఓయూ, కేయూల వీసీలు ఎవరంటే?" (https://web.archive.org/web/20240521115948/https://www.andhrajyothy.com/2024/telangana/telangana-govt-appoints-incharge-vice-chancellors-for-10-universities-in-state-psnr-1257300.html). Archived from the original (https://www.andhrajyothy.com/2024/telangana/telangana-govt-appoints-incharge-vice-chancellors-for-10-universities-in-state-psnr-1257300.html) on 21 May 2024. Retrieved 21 May 2024.
27. EENADU (22 May 2024). "ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లు" (https://web.archive.org/web/20240522042927/https://www.eenadu.net/telugu-news/ts-top-news/general/2601/124097629). Archived from the original (https://www.eenadu.net/telugu-news/ts-top-news/general/2601/124097629) on 22 May 2024. Retrieved 22 May 2024.
28. V6 Velugu (22 March 2024). "ఒక్క ఐఏఎస్‌కు ఆరు బాధ్యతలు.. బుర్రా వెంకటేశంకు పెరిగిన భాద్యతల బరువు" (https://web.archive.org/web/20241206170545/https://www.v6velugu.com/burra-venkatesham-has-increased-responsibility). Archived from the original (https://www.v6velugu.com/burra-venkatesham-has-increased-responsibility) on 6 December 2024. Retrieved 6 December 2024. {{cite news}}: zero width space character in |title= at position 11 (help)
29. ఈనాడు, కథనాలు (25 July 2019). "విజయంతో స్వీయచిత్రం" (https://web.archive.org/web/20190725153110/https://www.eenadu.net/stories/2019/07/25/159364/). Archived from the original (https://www.eenadu.net/stories/2019/07/25/159364/) on 25 July 2019. Retrieved 25 July 2019.
30. New Indian Express, Cities Hyderabad (23 July 2019). "Selfie of Success book review: Climbing the ladder" (https://web.archive.org/web/20190724164703/http://www.newindianexpress.com/cities/hyderabad/2019/jul/23/selfie-of-success-book-review-climbing-the-ladder-2008034.html). *The New Indian Express*. Archived from the original (http://www.newindianexpress.com/cities/hyderabad/2019/jul/23/selfie-of-success-book-review-climbing-the-ladder-2008034.html) on 24 July 2019. Retrieved 25 July 2019.
31. News18 Telugu (28 August 2019). "సక్సెస్... సక్సెస్...సక్సెస్... సింప్లీ 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' " (https://web.archive.org/web/20190830133509/https://telugu.news18.com/news/life-style/selfie-of-success-a-mirror-into-the-depths-of-your-own-life-the-best-seller-in-amazon-written-by-ias-burra-venkatesham-ba-291552.html). *News18 Telugu*. Archived from the original (https://telugu.news18.com/news/life-style/selfie-of-success-a-mirror-into-the-depths-of-your-own-life-the-best-seller-in-amazon-written-by-ias-burra-venkatesham-ba-291552.html) on 30 August 2019. Retrieved 30 August 2019.

32. ఆంధ్రజ్యోతి, సాహిత్య వార్తలు సెల్ఫీ ఆఫ్ సక్సెస్ పుస్తక సమీక్ష (8 August 2019). "సెల్ఫీ ఆఫ్ సక్సెస్ పుస్తక సమీక్ష" (https://web.archive.org/web/20190924150941/http://lit.andhrajyothy.com/sahityanews/review-of-selfie-of-success-26252). *lit.andhrajyothy.com*. Archived from the original (http://lit.andhrajyothy.com/sahityanews/review-of-selfie-of-success-26252) on 24 September 2019. Retrieved 24 September 2019.
33. Deccan Chronicle (9 July 2019). "Understanding success" (https://www.deccanchronicle.com/lifestyle/viral-and-trending/090719/understanding-success.html). *Deccan Chronicle* (in ఇంగ్లీష్). Archived (https://web.archive.org/web/20210523134051/https://www.deccanchronicle.com/lifestyle/viral-and-trending/090719/understanding-success.html) from the original on 23 May 2021. Retrieved 23 May 2021.
34. V6 Velugu, V6 (2 August 2019). "సెల్ఫీ ఆఫ్ సక్సెస్ చదివిన మహేష్" (https://web.archive.org/web/20220320214923/https://www.v6velugu.com/super-star-mahesh-babu-comment-on-selfie-of-success-book) (in ఇంగ్లీష్). Archived from the original (https://www.v6velugu.com/super-star-mahesh-babu-comment-on-selfie-of-success-book) on 20 March 2022. Retrieved 20 March 2022.
35. Sakshi (5 January 2020). "మీ ముందుకు.. 'గెలుపు పిలుపు' " (https://www.sakshi.com/news/telangana/senior-ias-officer-burra-venkatesham-launched-his-second-book-1253319). *Sakshi*. Archived (https://web.archive.org/web/20210523133440/https://www.sakshi.com/news/telangana/senior-ias-officer-burra-venkatesham-launched-his-second-book-1253319) from the original on 23 May 2021. Retrieved 23 May 2021.
36. Teluguone (22 May 2021). "సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం 'జీవన ధన్య' శతకం ఆవిష్కరణ" (https://web.archive.org/web/20220222131501/https://teluguone.com/news/content/-jeevana-dhanya-satakam-by-burra-venkatesam-launch-today-25-116001.html) (in english). Archived from the original (https://teluguone.com/news/content/-jeevana-dhanya-satakam-by-burra-venkatesam-launch-today-25-116001.html) on 22 February 2022. Retrieved 22 February 2022.
37. TeluguOne (22 February 2022). "బుర్రా వెంకటేశం జీవన ధన్య శతకాన్ని ఆవిష్కరించిన డీజీపీ మహేందర్‌రెడ్డి" (https://web.archive.org/web/20220222131829/https://www.teluguone.com/tmdb/amp/news/telangana-dgp-mahender-reddy-launches-burra-venkatesam-book-jeevana-dhanya-satakam-tl-116020c1.html). Archived from the original (https://www.teluguone.com/tmdb/amp/news/telangana-dgp-mahender-reddy-launches-burra-venkatesam-book-jeevana-dhanya-satakam-tl-116020c1.html) on 22 February 2022. Retrieved 22 February 2022.
38. Eenadu (6 March 2022). "సమీక్ష" (https://web.archive.org/web/20220328062554/https://www.eenadu.net/telugu-article/sunday-magazine/book-reviews-in-eenadu-sunday-magazine/18/322000178). Archived from the original (https://www.eenadu.net/telugu-article/sunday-magazine/book-reviews-in-eenadu-sunday-magazine/18/322000178) on 28 March 2022. Retrieved 28 March 2022.
39. Namasthe Telangana (10 April 2022). "రామాయణంలోని ఈ పాత్రల గురించి మీకు తెలుసా !!" (https://web.archive.org/web/20220410064934/https://www.ntnews.com/sunday/do-you-know-about-these-characters-in-ramayanam-531626). Archived from the original (https://www.ntnews.com/sunday/do-you-know-about-these-characters-in-ramayanam-531626) on 10 April 2022. Retrieved 10 April 2022.
40. Namasthe Telangana (18 October 2021). "కవిత్వంతోనే నవ సమాజం సాధ్యం" (https://web.archive.org/web/20220410065505/https://www.ntnews.com/hyderabad/bc-welfare-secretary-burra-venkatesam-257040). Archived from the original (https://www.ntnews.com/hyderabad/bc-welfare-secretary-burra-venkatesam-257040) on 10 April 2022. Retrieved 10 April 2022.

41. Namasthe Telangana (24 September 2022). "బతుకమ్మ పాటకు వీడియో చేయండి.. లక్ష రూపాయలు గెలుచుకోండి" (https://web.archive.org/web/20220926043758/https://www.ntnews.com/zindagi/namasthe-telangana-competition-compose-video-for-bathukamma-song-and-win-one-lakh-rupees-774269). Archived from the original (https://www.ntnews.com/zindagi/namasthe-telangana-competition-compose-video-for-bathukamma-song-and-win-one-lakh-rupees-774269) on 26 September 2022. Retrieved 26 September 2022.
42. "Sakshi" (https://web.archive.org/web/20250213170440/https://epaper.sakshi.com/Tenali?eid=38&edate=06/02/2025&pgid=557293&device=desktop&view=3). 13 February 2025. Archived from the original (https://epaper.sakshi.com/Tenali?eid=38&edate=06/02/2025&pgid=557293&device=desktop&view=3) on 13 February 2025. Retrieved 13 February 2025.

42. బుర్రా వెంకటేశం.IAS వీడియో INTERVIEWS LIST: https://archive.org/details/@sudarshan_reddy330/lists/28/burra-venkatesham-ias

బయటి లింకులు

"https://te.wikipedia.org/w/index.php?title=బుర్రా_వెంకటేశం&oldid=4484587" నుండి వెలికితీశారు